# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com






ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ | సంపుటి : 02 | సంచిక : 144 | మంగళవారం 29 - 09 - 2026 | వెల : 4/- | పేజిలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


# తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

- తెలంగాణపై ఎల్ నినో ప్రభావం
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు
- ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయ



**తొలివార్త, హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**
తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది.ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. - మిగతా 2 లో



## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

- నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

**తొలివార్త, హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**
తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను - మిగతా 2 లో

## పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు



- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు
- బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో కేటీఆర్ సమావేశమయ్యారు
- అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు

**తొలివార్త, హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, - మిగతా 2 లో

## దేశంలో పెరుగుతున్న బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య

- దేశవ్యాప్తంగా 110 కోట్లు దాటిన బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య
- ఆగస్టు నెలలో 0.61 శాతం వృద్ధిని నమోదు చేసిన టెలికం రంగం
- ఒక్క నెలలోనే 1.58 కోట్ల మంది మొబైల్ నంబర్ పోర్టబిలిటీకి దరఖాస్తు
- డిజిటల్ కనెక్టివిటీకి రేటింగ్ ఇచ్చేందుకు ట్రాయ్ నుంచి కొత్త ప్లాట్‌ఫామ్ ప్రారంభం

**తొలివార్త,ఢిల్లీ, సెప్టెంబర్ 28 :**
భారతదేశ టెలికం రంగం మరోసారి వృద్ధి పథంలో దూసుకెళ్లింది. ఆగస్టు నెలలో బ్రాడ్‌బ్యాండ్, వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సోమవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా డిజిటల్ సేవలు విస్తరిస్తున్నాయనడానికి ఈ సంఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ట్రాయ్ నివేదిక ప్రకారం, ఆగస్టు 2026 చివరి నాటికి దేశంలో బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1,101.21 మిలియన్లకు (సుమారు 110.12 కోట్లు) చేరింది. జులై నెలలో ఈ సంఖ్య 1,094.48 మిలియన్లుగా - మిగతా 2 లో



## యూపీఐ ఛార్జీలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




- కేంద్రం, ఆర్‌బీఐకి నోటీసులు
- రూ.2,000 దాటిన కొన్ని యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపును సవాల్ చేస్తూ పిటిషన్
- ఛార్జీల నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- కేంద్రం, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐకి నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం

**తొలివార్త,ఢిల్లీ, సెప్టెంబర్ 28 :**
యూపీఐ చెల్లింపులపై కొత్త ఛార్జీల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ మర్చంట్ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించాలన్న కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అయితే ఆ కొత్త - మిగతా 2 లో

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం



- అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్
- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

**తొలివార్త, అమరావతి, సెప్టెంబర్ 28 :**
చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన - మిగతా 2 లో



## ఆయుధాలు కొంటారా..

- జిన్‌పింగ్‌ను నేరుగా అడిగిన ట్రంప్!
- అమెరికా ఆయుధాలు కొంటారా అని అడిగిన ట్రంప్
- ఈ విషయాన్ని వెల్లడించిన చైనాలో అమెరికా రాయబారి డేవిడ్ పెర్ద్యూ
- అమెరికా చట్టం ప్రకారం చైనాకు ఆయుధాలు అమ్మడంపై నిషేధం
- చైనాకు ఆయుధాలు అమ్మే ప్రణాళిక లేదన్న వైట్ హౌస్

**తొలివార్త,ఢిల్లీ, సెప్టెంబర్ 28 :**
'అమెరికా ఆయుధాలు కొనుగోలు చేస్తారా' అంటూ చైనా అధ్యక్షుడు జెన్‌పింగ్‌ను అమెరికా - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ కలకలం

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు
- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు
- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు

2 లో..

# అహర్నిశలు ప్రజల గురించే ఆలోచిస్తా

- రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో మన ఇల్లు-మన లోకేశ్
- 'కార్యక్రమంలో 372 మందికి శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను లోకేశ్ పంపిణీ చేశారు
- ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలిచ్చామని ఆయన తెలిపారు



**తొలివార్త, అమరావతి, సెప్టెంబర్ 28 :**
మంగళగిరి ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులు కూడా ఖర్చు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలిచ్చిన మెజార్టీతోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే మెజార్టీ పునరావృతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో 'మన ఇల్లు--మన లోకేశ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా లోకేశ్ 372 మందికి ఉచితంగా శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను పంపిణీ చేశారు. తాను 53 వేల మెజార్టీ అడిగితే 93 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు. అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో పట్టాల సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇప్పటికే రెండు - మిగతా 2 లో

## 15 వేల ప్రమోషన్లు ఇచ్చాం ఇంకా ధర్నాలెందుకు

- సచివాలయ ఉద్యోగుల డిమాండ్లపై మంత్రి స్వామి
- ఉద్యోగులను వైఎస్ జగన్ రెచ్చగొడుతున్నారని మంత్రి స్వామి ఆరోపణ
- అక్రమ ధర్నాలు, ఒత్తిళ్లు సహించేది లేదని హెచ్చరిక
- నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టీకరణ
- రెండు క్యాజువల్ లీవులకు ఉన్నతాధికారుల అనుమతి అవసరం లేదన్న మంత్రి



**తొలివార్త, అమరావతి, సెప్టెంబర్ 28 :**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇప్పటికే 15 వేల మందికి పైగా ప్రమోషన్లు ఇచ్చామని, సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అక్రమంగా ధర్నాలు చేస్తే సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.సోమవారం అమరావతిలో మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల ఆందోళనలపై - మిగతా 2 లో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
తెలుగు దిన పత్రిక
www.tolivaartha.com www.epaper.tolivaartha.com
మంగళవారం 29 - 09 - 2026

# ఎస్ ఐ ఆర్ వివాదంపై సీఈసీ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్

**భువనగిరిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట నిరసన**




**భువనగిరి, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై నెలకొన్న వివాదానికి బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సి ఈ సి) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ప్రక్రియపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ఓటర్ల జాబితాలో అవకతవకలకు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంగ్లీష్ పదాలు తొలగించగలరు

# మత్తు పదార్థాలు వాడటం వల్ల జీవితాలు నాశనం అవుతాయి



**తుర్కపల్లి, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** మత్తు పదార్థాలు వాడటం వలన జీవితాలు నాశనం అవుతాయని ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నషా ముక్త యువ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రుచురా రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాల వాడటం, వాటి దుష్పరిణామాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ సత్యనారాయణ ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు జానీ పాషా, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

# అమ్మదీవెనలే మానవాళికి శ్రీరామరక్ష డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా ¯ సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సోమవారం కర్ర పూజ,పూజల్లో పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి,?అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మ దీవెనలే సకల మానవాళికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అక్టోబర్ నెల 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించే శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు సోమవారం కర్ర పూజ నిర్వహించారు. ఈ కర్ర పూజా కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,పాల్గొని పూజలు చేశారు. దేవాలయం పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన కర్ర పూజా కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ అమ్మవారికి నియమనిష్టలతో నిత్యం పూజలు జరపాలని అన్నారు.?ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కొసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్,బర్ల పాపా రావు, పాశం నాసరయ్య, తన్నీరు మణికంఠ,కిలారి సుజాత,గోసు కృష్ణవేణి, గడదాసు శిరీష,ఆవుల వీరమ్మ,తోట సరస్వతి, మాచవరపు లక్ష్మి, భోగిని నాగమని సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోర్స వెంకటేశ్వర్లు కి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి




**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోర్సా వెంకటేశ్వర్లు,కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా పదోన్నతి చెందిన బ్యాడ్జి పొందారు. ఈ సందర్భంగా సీఐ ఎల్లయ్య, ఎస్సై రాజేష్, ఏఎస్సైలు రామచంద్రారెడ్డి, సూర్యారావు, పోలీస్ సిబ్బంది, వెంకటేశ్వర్లు,ను అభినందించారు. అశ్వాపురం మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రముఖులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆదివాసి జేఏసీ సంఘాల నాయకులు,ఈ సందర్భంగా,పదోన్నతి కోర్స వెంకటేశ్వర్లు కి లభించడం పట్ల, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో, విధులు నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకునే విధంగా పనిచేయాలని కోరుతూ పదోన్నతి, భవిష్యత్తులో పొందుకోవాలని మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై యువత పోరాడాలి





**వలిగొండ, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ మండలం భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కవిడే సురేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సురేశ్, నాగరాజు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని వీరోచిత పోరాటం చేశారని అన్నారు. సోషలిస్టు భావాలను కలిగి ఉన్న భగత్ సింగ్ మతం పేరుతో జరిగే మతోన్మాదాన్ని వ్యతిరేకించారని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. భగత్ సింగ్ విప్లవ పోరాటాన్ని గుర్తించి భారతరత్న అవార్డుతో గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో మతాల మధ్య వైషమ్యాలు, మత విద్వేషాలు పెరిగేలా రాజకీయాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా యువత ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జాతీయోద్యమ నాయకుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మద్దెల రాజయ్య, సిరిపంగి స్వామి, కూర శ్రీను, కందడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, కల్కూరి రాంచందర్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసోల్లా నరేందర్, ద్యానబోయిన యాదగిరి, నాయకులు వడ్డెమాన్ మధు, పెద్దబోయిన భీమరాజు, సలీగంజీ మురళి, మచ్చగిరి, కందుల మహేష్, శీలం ఇందిరా, కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేష్, నారి రామస్వామి, తోర్పునూరి శంకరయ్య, కొమ్మగాని అంజయ్య, వరికుప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మునుగోడు రైతుల కోసం తుదిశ్వాస వరకు పోరాటం

**డిండి నీళ్లు మునుగోడుకు తీసుకొచ్చి రైతుల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటా**

**స్థానిక ఎమ్మెల్యేకు మంత్రి పదవి పై ధ్యాస తప్ప అభివృద్ధిపై లేదు**

**చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి**

**చండూర్, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మునుగోడు నియోజకవర్గ రైతుల కోసం తుదిశ్వాస వరకు పోరాడుతానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. డిండి జలాలను మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చి రైతుల కాళ్లు కడిగి తన రుణం తీర్చుకునే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలోని నెర్మట గ్రామంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

**పోరాటానికి ప్రతీక చాకలి ఐలమ్మ**

చాకలి ఐలమ్మ జీవితం అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడిన చరిత్ర అని కూసుకుంట్ల పేర్కొన్నారు. భూమి,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆమె స్ఫూర్తి నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఐలమ్మ గొప్పతనాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి ఆమెకు తగిన గౌరవం కల్పించిన తీరును కూడా ఈ సందర్భంగా కూసుకుంట్ల వివరించారు.

**డిండి జలాలపైనే మునుగోడు రైతుల ఆశ**

మునుగోడు ప్రాంతంలో సాగునీటి సమస్య దశాబ్దాలుగా రైతులను వెంటాడుతున్న అంశమని కూసుకుంట్ల అన్నారు. రైతులకు నీరు అందితేనే మునుగోడు నిజమైన అర్థంలో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. డిండి నీళ్లను మునుగోడుకు తీసుకొచ్చి రైతుల కాళ్లు కడిగే రోజు వచ్చే వరకు నా పోరాటం ఆగదు. తుదిశ్వాస వరకు రైతుల కోసం నిలబడతా అని ఆయన అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతోందని కూసుకుంట్ల విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవన సమస్యలు, సాగునీరు,వ్యవసాయం, స్థానిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని అన్నారు.

**మునుగోడు సమస్యలపై ఎమ్మెల్యే ఎందుకు గళమెత్తడం లేదు..?**

స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల విషయంలో ఎమ్మెల్యే మరింత బలంగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

**నీళ్ల కోసం ఇతర ప్రాంతాల్లో పోరాటాలు.. మునుగోడులో ఎందుకు నిశ్శబ్దం?**

సాగునీటి కోసం ఇతర ప్రాంతాల ప్రజాప్రతినిధులు,నాయకులు జేఏసీలుగా ఏర్పడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారని కూసుకుంట్ల అన్నారు. మునుగోడు రైతులకు కూడా నీళ్లు కావాలనే డిమాండ్ ఉన్నప్పటికీ,అదే స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని ఎందుకు నిర్మించడం లేదని రాజగోపాల్‌రెడ్డిని ప్రశ్నించారు. అయితే రాజగోపాల్‌రెడ్డి ఇటీవల మునుగోడు సమస్యల పరిష్కారం కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని,డిండి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంపై సీఎంను పలుమార్లు కోరినట్లు స్వయంగా వెల్లడించారు.

**"మంత్రి పదవిపై ఉన్న ఆసక్తి.. మునుగోడుపై ఎందుకు లేదు?"**

రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసమే రాజకీయాలు చేస్తున్నారనే ఆరోపణను కూసుకుంట్ల చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అదే స్థాయిలో చొరవ చూపడం లేదని విమర్శించారు. ప్రచార కార్యక్రమాలు,ఇంస్టాగ్రామ్ వీడియోలకే పరిమితం కాకుండా మునుగోడుకు నిధులు,సాగునీటి ప్రాజెక్టులు,రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

**విమర్శలు ఒకవైపు.. సన్మానాలు మరోవైపు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గతంలో విమర్శలు చేసిన రాజగోపాల్‌రెడ్డి,నకిరేకల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సన్మానం చేయడాన్ని కూసుకుంట్ల ప్రస్తావించారు. సీఎంతో ఉన్న పరిచయాన్ని,రాజకీయ పలుకుబడిని మునుగోడు అభివృద్ధికి ఉపయోగించాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని కలవడం తప్పు కాదని, కానీ ఆ భేటీల ఫలితంగా మునుగోడుకు ఏమి వచ్చిందన్నదే ప్రజలకు ముఖ్యమని కూసుకుంట్ల వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మాత్రం నకిరేకల్ సభకు వెళ్లడం మునుగోడు అభివృద్ధి,ముఖ్యంగా సాగునీటి అంశంపైనే అని ఇటీవల స్పష్టం చేశారు. సీఎం అంగీకారం తర్వాతే తనను సన్మానించారని కూడా ఆయన వెల్లడించారు.

**మునుగోడు అభివృద్ధే అసలు పరీక్ష**

మునుగోడు ప్రజలకు మాటలు కాకుండా పనులు కావాలని కూసుకుంట్ల అన్నారు. సాగునీరు,రైతుల సమస్యలు,అభివృద్ధి నిధులు వంటి అంశాలపై రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కేవలం విగ్రహాల వద్ద నివాళులకే పరిమితం చేయకుండా ప్రజల హక్కుల కోసం పోరాడే స్ఫూర్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మునుగోడు రైతులకు డిండి జలాలు అందే వరకు తన పోరాటం కొనసాగుతుందని,రైతుల కాళ్లు కడిగి రుణం తీర్చుకునే రోజు కోసం తాను నిరంతరం పోరాడుతానని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులునాయకులు,బిఆర్ఎస్ సర్పంచ్,ఉపసర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే పదవి నుండి తొలగించాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా**




**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** కేంద్ర ఎఐసిసి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ .పిసిసి, ఆదేశాలతో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మరియు,తెలంగాణ శాసనసభ ఎస్టీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వేలాది మంది, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నా చేసి, ప్రదర్శనగా వెళ్ళి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాదె కేశవరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న, మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం, బి.జె.పి పార్టీ స్వంత సొత్తుగా మారింది, కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కుమార్ తీరు చూస్తుంటే, మోడీకి తొత్తుగా వ్యవహరిస్తున్నదనీ, సర్ ప్రోగ్రాం పేరుతో లక్షలాది మంది ఓట్లను తొలగించే కుటిల యత్నాలు ఎన్నికల కమిషన్ చేస్తున్నాడని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డి సి ఎం ఎస్ జిల్లా మాజీ చైర్మన్,కొత్వాల మాట్లాడుతూ, ఎన్నికల సంఘం భారతదేశంలో కోట్ల మంది ప్రజల ఓట్లు తొలగించిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. జ్ఞానేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా, ఉండి మోడీకి అమిత్ షా కి తొత్తుగా వ్యవహరిస్తున్నాడని లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నదని, జ్ఞానేశ్వర్ కుమార్‌ను వెంటనే ఎన్నికల కమిషన్ నుంచి తొలగించాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, అధ్యక్షతన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ల తో పాటు పాల్గొన్న జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, కొత్వాల, శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వారు కలిసి, జిల్లా కలెక్టర్, అంకిత్, కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా, గాదే కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం భ్రష్టు పట్టిందని, కేంద్ర ప్రధాని మోదీ, అమిత్ షా, కనుసనలలో నడుస్తున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, సీఈసీ, నుండి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఐసిసి, టి.పిసిసి, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న పిలుపు మేరకు ఆమె ఆధ్వర్యంలో వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ, నాయకులు ఓరుగంటి రమేష్ బాబు,గాదె కేశవరెడ్డి,పూనెం కృష్ణ పిరీనాకి నవీన్,కలబోయిన,మాధవరావు గాండ్ల సురేష్, దొబ్బల వెంకటప్పయ్య, కూచిపూడి బాబు, రత్న రామ కాంత్, సర్రెళ్ల నరేష్ కొనిశెట్టి కృష్ణమూర్తి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి సుధాకర్ రెడ్డి బట్ట విజయ గాంధీ, కనితి కృష్ణ తిరుపతిరావు వెంకట్ రెడ్డి గాడి విజయ్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,ఊస అనిల్ కుమార్, ఆవుల రవి,గొల్లపల్లి నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రముఖ విద్యావేత్త పివి సత్యనారాయణ మూర్తి ని ఘనంగా సన్మానించిన

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**



**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** అంబేద్కర్ ఆశయాల సాధనకై పి వి సత్యనారాయణ మూర్తి అందిస్తున్న విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా తీసుకోవాలి!భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్!సివిల్ సర్వీసెస్ గ్రూప్ వన్ అధికారిగా డిఫెన్స్ సేఫ్టీ అకౌంట్లో ఉన్నత అధికారిగా సేవలందిస్తూ భారతరత్న భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో, వారి ఆశయాల సాధన కోసం, అంతటి ఉన్నత ఉద్యోగాన్ని, తృణప్రాయంగా ఎంచుకొని విఆర్ఎస్, తీసుకొని పూర్తి సమయాన్ని అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ, ముఖ్యంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేకంగా డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు"ఉన్నత విద్య బిబిఅంబేద్కర్ ఇజం" అనే టాపిక్ పై విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగిస్తూ, మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ అనునిత్యం అంబేద్కర్ ఆశాల సాధన కోసం కృషి చేస్తున్న,పి వి సత్యనారాయణమూర్తి సేవలు,ఎంతో, అభినందనీయమని ,ప్రతి, ఒక్కరికి, స్ఫూర్తిదాయకం ,మార్గదర్శకం అని,భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ వుద్ఘాటించారు. ఈ సందర్భంగా,మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత పివి రావు స్వయానా సోదరుడు, పి వి సత్యనారాయణమూర్తి ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో డిగ్రీ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు "ఉన్నత విద్య మరియు అంబేద్కర్ ఇజం" అనే అంశంపై అవగాహన తరగతులు నిర్వహిస్తూ పాల్వంచకు వెళుతున్న సందర్భంలో 28 నాడు స్థానిక అతిథి గృహానికి ఆహ్వానించి, స్వాగతించి వారి విశిష్ట సేవలను ప్రశంసిస్తూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో శ్రీ పి వి సత్యనారాయణ మూర్తి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో బాటు, రిటైర్డ్ ప్రిన్సిపల్ మరియు ప్రముఖ అంబేద్కర్ వాది ఎన్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కన్వీనర్ మరియు ప్రముఖ అంబేద్కర్ వాది,దాసరి రమేష్,రాష్ట్ర కో కన్వీనర్ శెట్టి కమలాకర్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయ ఉద్యమ యోధులు డి సుధాకర్, సంఘ జిల్లా ఆర్గనైజర్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి పురుషోత్తం, సంఘ సెక్రటరీ కడలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటైనర్ వెనుక భాగంలో ఢీకొట్టిన అదనపు కలెక్టర్ కారు

**జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు తప్పిన ప్రమాదం**



**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రయాణిస్తున్న ప్రభుత్వ వాహనం కారు ఆదివారం రోడ్డు ప్రమాదానికి,గురైంది. హైదరాబాద్ నుంచి కొత్తగూడెం,వైపు వస్తుండగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సమీపంలోని కామినేని ఆస్పత్రి వద్ద ఫ్లైఓవర్‌పై ముందున్న కంటైనర్, తప్పిస్తుండగా,కంటైనర్ వెనక భాగంలో, అడిషనల్ కలెక్టర్ ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం ధ్వంసం అయింది. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న నార్కెట్ పల్లి పోలీసులు హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న కారును ఇన్సూరెన్స్ ప్రక్రియ కోసం అక్కడే ఉంచారు. అనంతరం స్థానిక,పోలీసులు,వేణుగోపాల్‌కు అల్పాహారం ఏర్పాటు చేయగా సివిల్ సప్లైస్ అధికారి కారులో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం బయలుదేరి వెళ్లారు.

# భద్రాద్రి జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడిగా పోతిరెడ్డి గోవిందరెడ్డి



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సన్నిధిలో నిర్వహించారు. పాల్వంచ మండల అధ్యక్షుడు పాతూరి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, తెలంగాణ రెడ్డి సంఘాల సమైక్య మాజీ అధ్యక్షుడు బొక్క భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి గోవిందరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించారు.

**సంఘం బలోపేతానికి కృషి**

ఈ సందర్భంగా పోతిరెడ్డి గోవిందరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం బలోపేతానికి, సామాజిక వర్గ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాయకులు, సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

**నియామకంపై హర్షం**

పోతిరెడ్డి గోవిందరెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు, లక్ష్మీపురం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో సంఘం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
మంగళవారం 29 - 09 - 2026

## పాల్వంచ పట్టణంలో స్వర్ణ లక్ష్మి జ్యువెలరీ వర్తక సంఘం ఆధ్వర్యంలో

**6000 మందికి పైగా ఘనంగా మహా అన్నదానం కార్యక్రమం**





**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):**పాల్వంచ పట్టణ కేంద్రంలోని వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్ పందిరి వద్ద శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6000 మందికి పైగా భక్తులు అన్నదానం మరియు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, వర్తక సంఘం కన్వీనర్ శ్రీ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ, శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలు భక్తుల సహకారం, దాతల సేవాభావం, కమిటీ సభ్యుల అహర్నిశల కృషితో విజయవంతంగా జరిగాయని తెలిపారు. ఈ తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలకు రూ.3,000కు పైగా విరాళంగా అందించిన వారికి స్వర్ణ లక్ష్మీ జ్యువెలరీ అధినేత ఆడెపు నాగరాజు--భువన దంపతుల సహకారంతో ఐదు బంగారు నాణేల బహుమతి డ్రా నిర్వహించినట్లు తెలిపారు. ఈ డ్రాలో జ్యోతి స్వీట్స్, ఆరంజ్ మెడికల్స్, అపోలో మెడికల్స్, శ్రీ వెంకటేశ్వర క్రాకర్స్, శ్రీ సీతారామ ఆటోమొబైల్స్ విజేతలుగా నిలిచినట్లు చలవాది ప్రకాష్ తెలిపారు.

## మల్లికార్జున నగర్‌లో రూ.1.10 లక్షలకు వినాయక లడ్డూ వేలం

**బివేముల శ్రీనివాస్ సాగర్--స్వాతి దంపతులకు లడ్డూ అందజేసిన బీజేపీ నాయకులు సంగిశెట్టి రవీంద్రసాగర్**



**నాచారం, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):**నాచారం సర్కిల్ పరిధిలోని శక్తి సాయి నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో ఎస్ఆర్ఎస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి మహా లడ్డూ వేలంపాట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేలంపాటలో వేముల శ్రీనివాస్ సాగర్--స్వాతి దంపతులు రూ.1,10,100కు లడ్డూను దక్కించుకుని భక్తిని చాటుకున్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సంగిశెట్టి రవీంద్రసాగర్ దంపతులు లడ్డూను విజేత దంపతులకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంగిశెట్టి రవీంద్రసాగర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకలని అన్నారు. గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఎస్ఆర్ఎస్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గర్భిణీ స్త్రీలకు

## శ్రీమంతం వేడుకలు పాల్గొన్న సర్పంచ్ మడకం మూలమ్మ




**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలోని వెంకటాపురం ,గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం కింది గుంపు ముస్లిం కాలనీలో సోమవారం, గర్భిణీ స్త్రీల కి శ్రీమంతం, వేడుకలు అంగన్వాడి కేంద్రంలో టీచర్,ఇర్పా లలిత, అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ గర్భిణీ మహిళ ల, శ్రీమంతం వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ పాల్గొని,గర్భిణీ మహిళకు, గాజులు,పూలు పండ్లు అందించి, వారిని,ఆశీర్వదించి,శుభాకాంక్షలు,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత మరియు, తుమ్మలచెరువు అంగన్వాడీ టీచర్ గోగ్గల పూలమ్మ, కుర్రపల్లి కొత్తూరు అంగన్వాడీ టీచర్ బొల్లి వెంకటరమణ, మరియు ఆశ వర్కర్లు, గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొని వేడుకను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వైద్యాధికారిని

## రామ లక్ష్మణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు



**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో సోమవారం అశ్వాపురం పీ హెచ్ సీ వైద్యాధికారినీ రామలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరం. ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యురాలు సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే చేసి జ్వరాల బాదితుల ను గుర్తించి, రోగులకు వైద్య సేవలు అందించారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నాం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**పోచంపల్లి, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లాభూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ రజిని, గ్రాజా చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు, పోచంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి



**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):**భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భద్రాచలం సిపిఐ ఎంఎల్, మాస్ లైన్, పార్టీ కార్యాలయంలో ఆదివారం, కామ్రేడ్ కల్పన అధ్యక్షతన జరిగిన సదస్సులో రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ. భగత్ సింగ్ స్వాతంత్ర కోసం 23 ఏళ్ల వయసులోనే పోరాడారని కొనియాడుతూ, భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా వేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పోరాటస్ఫూర్తితో, సామ్రాజ్య వాద వ్యతిరేక స్ఫూర్తితో, తెలంగాణ ప్రజలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదం పలు స్వతంత్ర దేశాల మీద దాడులు చేయడానికి కాలుదవ్వుతుందని బెదిరిస్తుందని ఆంక్షలు విధిస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే ఇజ్రాయిల్ని ఆధారం చేసుకొని ప్రలస్తీనా ప్రజల మీద యుద్ధం ప్రకటించిందని మారణ హోమం సృష్టిస్తుందని జాతినే లేకుండా హతమార్చాలని ట్రంపు నాయకత్వంలో అమెరికా కోరుకుంటుందని ఆయన అన్నారు. ప్రపంచ పటం నుండి పాలిస్తీన లేకుండా చేయాలని కుట్ర పండుతున్నాడని ఆయన ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు గుర్తించిన దేశాలను అంతం చేసి కవరించాలని ప్రయత్నం చేయడం దుర్మార్గమని రంగారెడ్డి అన్నారు. అయినా ఆ ప్రజలు వెనకడుగు వేయకుండా వారి స్వతంత్రం,కోసం,తెగించి,పోరాడుతున్నారని,ఇది,న్యాయమైన పోరాటమని దీన్ని ప్రపంచ ప్రజలంతా బలపరచాలని రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పోరాటాలని నరేంద్ర, మోడీ, నాయకత్వంలోని, కేంద్ర,ప్రభుత్వం,గుర్తించకపోవడం అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాలస్తీనా ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలను గుర్తించాలని ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని ఆయన కోరారు. అలాగే,క్యూబా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడి స్వతంత్రంగా ఉండటం అనేది మంచి విషయం ఇలాంటి దేశాన్ని, అమెరికా, సామ్రాజ్యవాదం, అంతమందించాలని కుట్రలుతుందని బెదిరిస్తుందని ఇలాంటి వాటిని ప్రపంచ దేశాలు భారతదేశంతో సహా ఖండించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి అన్నారు. అలాంటి దేశాలకు భారతదేశం మద్దతుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భగత్ సింగ్ తన పోరాటంలో ఇంకిలాబ్ జిందాబాద్ నినాదంతో పాటు సామ్రాజ్యవాదం నశించాలని కూడా నిలదించాడు. అందుకని వారు త్యాగాలను స్ఫూర్తితో సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని భగత్ సింగ్ కలలుగన్న దేశంలో స్వేచ్ఛ హక్కులు సాధించేంతవరకు అన్ని వర్గాల ప్రజలు సనసిద్ధంగా ఉండాలని రంగారెడ్డి పిలుపునిచ్చారు. ముందుకు పోవాలని కూడా అన్నారు. ఈ సదస్సులో పి డి ఎస్ యు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ డివిజన్ నాయకులు దాసరి సాయన్న, రైతు సంఘం డివిజన్ నాయకులు సున్నం వీరభద్రం మాట్లాడినారు. ఈ సదస్సులో పాల్గొన్న వారు, కుమారి, శాంతక్క, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఎమ్మెల్యే పాయం ఆదేశాల తో

**జిల్లా కలెక్టరేట్ లో అశ్వాపురం కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తెలిపిన ధర్నా నిరసనలు**



**భద్రాద్రి జిల్లా సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** కేంద్ర ఏఐసిసి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తెలంగాణ శాసనసభ ఎస్టీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించి ప్లాకార్డులతో నిరసనలు తెలిపి ప్రదర్శన గా వెళ్లి జిల్లా కలెక్టర్ అంకిత్ కి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని విధులలో సిఇసి, నుండి తొలగించాలని ఆయనపై కేసు నమోదు చేయాలని సిఇసి తీరుపై, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఒంటెద్దు పోకడలతో వెళు_న్నాడని భారత దేశంలో ప్రజల ఓట్లు తొలగింపు పై ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండిస్తూ ఎన్నికల కమిషనర్ ని తొలగించాలని ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో “ఓటు హక్కు” అనేది ప్రతీ మనిషికి జీవంలాంటిదని, సర్ ప్రక్రియ, “ఓట్ చోరీ” ఘటనలతో మానవ హక్కులను కాలరాసే విధంగా అప్రజాస్వామ్యానికి తెరలేపుతున్న,కేంద్ర ఎన్నికల సంఘం ( సిఇసి ఢిల్లీ) ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరును నిరసిస్తూ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వేదికగా ఏర్పాటుజేసిన,జిల్లా కాంగ్రెస్ పార్టీ నిరసనలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఊసా అనిల్ కుమార్, గ్రామ పంచాయతీల సర్పంచ్ లు మచ్చా నరసింహ రావు, కుంజా జాను, ఇర్పా కవిత, జిమ్మా ఝాన్సీ, ఉప సర్పంచ్ హర్షా నాయక్, ఆవుల రవి , బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, చెంచల రాము, వల్లపు వెంకన్న, వేముల విజయ్, పద్దం నరసింహారావు, గొడ్ల నాగేశ్వరరావు, గొల్లపల్లి నరేష్, విజయ్, తూము పెద్ద వీర రాఘవులు, మట్ట వీరభద్రారెడ్డి, గాదె ప్రతాపరెడ్డి లంక మల్ల కొండలరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రావులపల్లి నరసింహారావు, మరియు పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**సారపాక,బూర్గంపాడు రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలి**

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిపిఎం బృందం**




**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** అర్హులైన పేదలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో బృందం ఫిర్యాదు చేసింది. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వాణిలో సిపిఎం బృందం పలు సమస్యలపై వినత పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పెండిం గ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. సార పాక - బూర్గంపాడు గ్రామాల మధ్య రహదారి పూర్తిగా గోదావరి వరదలు , అకాల వర్షాలతో పాడైపోయిందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రజలు ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలను పెట్టు కొని ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. తక్ష ణమే ఈ రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి పథ కాలలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే వి దుదల చేయాలని ఆయన అన్నారు. వృద్ధాప్య పింఛన్లు,వితంతు పింఛన్లు, వికలాంగుల పింఛన్లు కొత్తవి త్వరగా మంజూరు చేయాలని ఆయన అన్నారు. ప్రభు త్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు పింఛన్లను వెంటనే పెంపు చేయాలని ఆయన అన్నారు. ప్రధానంగా సారపాక -బూర్గంపాడు గ్రామాల మధ్య ఉన్న రహదారి పూర్తిగా పాడైపోవడం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ రోడ్డు మరమ్మ త్తులపై ప్రభుత్వం దృష్టి నిలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు బి రాము, కె.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శాలిగౌరారం వాసులు

**ఇటీవలే మృతి చెందిన రూపని అనసూర్య కుటుంబానికి ఆర్థిక సహాయం**



**శాలిగౌరారం, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** శాలిగౌరారం గ్రామ పంచాయితీ పరిధి మార్కెట్ యార్డ్ కి చెందిన రూపని అనసూర్య ఇటీవలే అకాల మరణం చెందారు. వారిది పేద కుటుంబం కావడంతో శాలిగౌరారం వాసులు మానవత్వం చాటుకొని తలో చెయ్యి వేసి ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు. బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు కల్లూరి నాగరాజు 5000 రూపాయలు,8వ వార్డ్ నెంబర్ బల్లెం సత్తమ్మ-వెంకటయ్య 50కేజీ ల బియ్యం,రాపాక రాజు 25 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బల్లెం ఉదయ్ కుమార్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల సురేష్,మాజీ సర్పంచి బట్ట హరిత - వీరబాబు, కల్లూరు లింగయ్య,బండారి ధనుంజయ,కంది వీరసోములు,సిపిఎం సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య,డెంకల లింగయ్య,మక్క బుచ్చిరాములు,తాటిపాముల జనార్ధన్,తాంధారి సతీష్,బట్ట గణేష్ తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం...

**గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి**




**చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** భగత్ సింగ్ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి,ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధుడని అన్నారు. దేశంలోని యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే స్ఫూర్తిని నింపడంలో ఆయన జీవితం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఆశయాలు,సమానత్వం,సామాజిక న్యాయం,దోపిడి,రైతు సమాజం కోసం ఆయన కలలు నీటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,ఉష్కాగుల శ్రీనివాస్,ఎండి ఖయ్యూం,తోర్పునూరి మల్లేశం,సప్పిడి శ్రీనివాసరెడ్డి,బొడ్డు రాజు,బొడ్డు అంజిరెడ్డి,ఆర్టీవో పాషా,యాదగిరి,అంతటి అశోక్,గౌస్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన పిఎస్ఎస్ నూతన కార్యవర్గం




**చౌటుప్పల్ సెప్టెంబర్ 28 ( తొలివార్త ):** నూతనముగా ఏర్పడిన పిఎసిఎస్ చౌటుప్పల్ పాలక వర్గ సభ్యులు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలసి కమిటీని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులను బాధ్యతయుతంగా నిర్వహించాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చాలని తెలిపారు. చైర్మన్ మస్తాన్ బాబు,వైస్ ఛైర్మన్ పర్నే శివారెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమములోఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సంఘ పాలక వర్గ సభ్యులు బొబ్బిల్ల రాజేందర్,,సుర్కంటి లక్ష్మమ్మ,జక్కిడి వెంకటరెడ్డి,రావుల స్వామి,ఎర్ర పెంటయ్య,మల్కాపురం సుగుణమ్మ,మేకల దేవేందర్ రెడ్డి,పానుగోతు లచ్చిరం,బత్తుల శ్రీహరి, నాయకులు మొగుదల రమేష్ గౌడ్,బోయ దేవేందర్,కాసర్ల శ్రీనివాసరెడ్డి,చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,చెన్నగొని అంజయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీజేకు ప్రమోషన్

## ముగ్గురు జడ్జిలను సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం

**మూడు రాష్ట్రాల హైకోర్టు సీజేలను సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతికి సిఫారసు- తెలంగాణ, గుజరాత్, ఢిల్లీ హైకోర్టు సీజేల పదోన్నతికి సిఫారసు- నేటి సమావేశంలో సిఫారసుకు ఆమోదం తెలిపిన కొలీజియం**



సుప్రీం కోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో సోమవారం సమావేశమైన కొలీజియం మూడు రాష్ట్రాల హైకోర్టుల సీజేల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది. వీరిలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఉన్నారు. “2026 సెప్టెంబర్ 28న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం, కింది హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని సిఫార్సు చేసింది. జస్టిస్ సునీతా అగర్వాల్, ప్రధాన న్యాయమూర్తి,

# రాష్ట్రంలో 6 రోడ్లు పీపీపీ విధానంలో అభివృద్ధి

**రాష్ట్రంలో రహదారులు, భవనాల శాఖ పరిధిలోని ఆరు రోడ్లను ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధమవుతోంది.**

**రాష్ట్రంలో 6 రోడ్లు పీపీపీ విధానంలో అభివృద్ధి**



రాష్ట్రంలో రహదారులు, భవనాల శాఖ పరిధిలోని ఆరు రోడ్లను ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. మొత్తం 11 రోడ్లను ఎంపిక చేయగా, తొలి విడతలో ఆరింటిని ఉన్నతీకరించేందుకు ప్రాథమిక అనుమతిస్తూ, తదనంతర ప్రక్రియ చేపట్టాలంటూ ఆర్అండ్బీ ఇంజినీర్లను ప్రభుత్వం ఆదేశించింది.దీంతో భూసేకరణకు నిధులు సమకూర్చడం, వయబులిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం నుంచి నిధులు రాబట్టడంపై అధికారులు దృష్టిపెట్టారు. తొలి విడతలో 411 కి.మీ. మేర ఉన్న 6 రోడ్లను ఎంపిక చేశారు. వీటికి రూ.2,564 కోట్ల వ్యయమవుతుందని అంచనా. పీపీపీ కింద విస్తరించే రోడ్లలో గుత్తేదారు నిర్దేశిత కాలంపాటు టోల్ ఫీజు వసూలు చేస్తారు. గుత్తేదారు వెచ్చించిన మేర టోల్ రూపంలో సొమ్ము సమకూరకపోతే ప్రభుత్వం వీజీఎఫ్ కింద కొంతమొత్తం సర్దుబాటు చేస్తుంది. ఇలా 6 పీపీపీ రోడ్లకు రూ.609 కోట్ల మేర వీజీఎఫ్ అవసరమని తేల్చారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.359 కోట్లు, రూ.250 కోట్ల చొప్పున అందించనున్నాయి. కేంద్రం అనుమతుల కోసం ఆర్అండ్బీ ఇంజినీర్లు దస్త్రాన్ని పంపనున్నారు.మంగళగిరి-తెనాలి మధ్య 24 కి.మీ. రహదారిని 4 వరుసలుగా విస్తరించే ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్)లో అభివృద్ధి చేయనున్నారు. దీనికి రూ.539.11 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ విధానంలో ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో 40 శాతం మొత్తాన్ని ప్రభుత్వం గుత్తేదారుకు చెల్లిస్తుంది. మిగిలిన 60 శాతం మొత్తాన్ని గుత్తేదారు బ్యాంక్ రుణం ద్వారా సమకూర్చుకోవాలి. తర్వాత ప్రభుత్వం బ్యాంకుకు వాయిదాల రూపంలో ఆ మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లిస్తుంది.

# తెలంగాణలో మరో 41 కొత్త బార్లు

**అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**తెలంగాణలో కొత్తగా 41 2-బి బార్ల ఏర్పాటుకు రాష్ట్రం నోటిఫికేషన్ విడుదల చేసింది**

**హైదరాబాద్ క్యూర్ పరిధిలోనే 14 బార్లు ఇతర ప్రాంతాల్లో మరో 27 బార్లకు దరఖాస్తులను ఆహ్వానించింది.**



రాష్ట్రంలో కొత్తగా 41 2-బి బార్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో 14 బార్లు, ఇతర ప్రాంతాల్లో మరో 27 బార్లకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఇవాళ్టి నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష రుసుము చెల్లించాలి. కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, గ్రామాల విలీనం, పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త బార్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తెలంగాణలో 41 కొత్త 2-బి బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. క్యూర్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల్లో 14 బార్లు, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 27 బార్లకు అధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. ఇవాళ్టి నుంచి అక్టోబర్ 12 వరకు అప్లికేషన్స్ స్వీకరించనున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష రుసుము చెల్లించాలి.హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 14 బార్ల దరఖాస్తులను ఆబ్కారీ భవన్ కమిషనర్ కార్యాలయంతో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించవచ్చు. ఇతర ప్రాంతాల్లో ఉమ్మడి జిల్లా కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలు, డీపీఈ కార్యాలయాల్లో స్వీకరిస్తారు. కొత్త బార్ల ఏర్పాటుకు ప్రధానంగా కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనం, పెరిగిన జనాభా వంటి అంశాలను ప్రభుత్వం ప్రాతిపదికగా తీసుకుంది.

# పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకుంటారా

**అర్హత, అప్లై విధానం ఇదే**

**నవంబరు 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉంది**

**ఇందుకుగాను ఫారం-18 నింపాల్సి ఉంటుంది. నవంబరు 6 వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.**



వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్ల కాలం పూర్తయిన పట్టభద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఇందుకు గానూ ఓటరు వివరాలతో కూడిన ఫారం-18 నింపాల్సిన ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 6వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల ఆఫీస్ల వద్ద ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంచనున్నారు. పోస్టు ద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు అప్లికేషన్లను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా కూడా అప్లికేషన్ ఫారాన్ని సమర్పించే వెసులుబాటు ఉంది.వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేశారు. రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానాలను ప్రధాన పార్టీలు కీలకమైన సవాలుగా తీసుకుంటున్నాయి.ఇప్పటికే ఓటర్ల నమోదుకు చేపట్టాల్సిన వ్యూహాలపై ప్రధాన పార్టీలు ఎక్కువగానే దృష్టి సారించాయి. ఆన్లైన్ ద్వారా నమోదు చేసే విధంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మండలాన్ని ఒక యూనిట్గా తీసుకుని గ్రామాల వారీగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన వారిని పార్టీల నాయకులు గుర్తిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ల్యాప్టాప్లతో శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్లైన్లో వారి పేర్లను నమోదు చేసేలా ముమ్మర సన్నాహాలు చేస్తున్నారు.మరోవైపు ఉపాధ్యాయ సంఘాలు కూడా టీచర్లను గుర్తించి ఆన్లైన్లో ఓటు కోసం నమోదు చేయించే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. చాలా మంది పట్టభద్రులు ఆన్లైన్ ద్వారా ఓటరు నమోదు వైపు మొగ్గు చూపుతారనే అంచనా వేస్తున్నారు. ఆన్లైన్లో ఫారం-18 నింపిన తర్వాత ప్రింట్ తీసి స్థానిక ఎన్నికల అధికారులకు ఆ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మరోవైపు ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారికి ఈఆర్వో, డీఈవో కార్యాలయాల్లో అప్లికేషన్ పత్రాలను అందుబాటులో ఉంచుతామని ఎన్నికల నమోదు అధికారులు పేర్కొంటున్నారు.అయితే ఇంతవరకు ఈ పత్రాలు జిల్లాలకే చేరకపోవడం గమనార్హం. ఈ పత్రాలు ఎన్నికల అధికారుల కార్యాలయాలకు చేరడానికి రెండు, మూడు రోజులు పట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఎన్నికల అధికారులు ఓటర్ల నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పట్టభద్రులు భావిస్తున్నారు.

# హైదరాబాద్లో క్యాబ్ డ్రైవర్ ఘాతుకం

**క్యాబ్ ఎక్కిన మహిళపై లైంగిక దాడికి యత్నం**

**దిశ ఘటన జరిగిన ప్రాంతంలోనే మరో దారుణ ఘటన**

**కారును నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నం**

**రూ. 60 వేల నగదు ఉన్న బ్యాగుతో పరారైన నిందితుడు**

**కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న పోలీసులు**

హైదరాబాద్ శంషాబాద్లో తీవ్ర కలకలం రేగింది. 2019లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ ఘటన జరిగిన ప్రాంతం సమీపంలోనే మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ క్యాబ్ డ్రైవర్ తనపై లైంగిక దాడికి ప్రయత్నించాడని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన బాధితురాలు శంషాబాద్ వెళ్లేందుకు క్యాబ్ ఎక్కింది. అయితే, తొండుపల్లి టోల్ప్లాజా సమీపంలోకి రాగానే డ్రైవర్ కారును దారి మళ్లించాడు. సమీపంలోని కొత్వాల్గూడ వద్ద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై అఘాయిత్యానికి ప్రయత్నించాడు.అప్రమత్తమైన బాధితురాలు వెంటనే కారులోంచి బయటకు దూకి గట్టిగా కేకలు వేసింది. దీంతో భయపడిపోయిన డ్రైవర్, ఆమె వద్ద ఉన్న రూ. 60,000 నగదు గల బ్యాగును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు.అనంతరం బాధితురాలు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# నిర్మాణంలోనే కోతకు గురైన కాగిత కారిడార్ రహదారి

**రూ.కోట్ల ఖర్చు వర్షార్పణం!**

**కాగిత వద్ద జాతీయ రహదారి నుంచి పాటిమీద గ్రామానికి అనుసంధానంగా రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు**

**పనులన్నీ దాదాపు తుది దశకు చేరాయి**

**ఇటీవల కురిసిన ఓ మోస్తరు వర్షానికే దీని పనితనం బయటపడింది.**



ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా రూ. 45 కోట్ల పని. అందునా పారిశ్రామికవాడకు నిర్మించే ప్రధాన రహదారి. అలాంటప్పుడు ఎంత నాణ్యత ఉండాలి ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇటీవల రెండు రోజుల పాటు కురిసిన వర్షానికే దారుణంగా దెబ్బతింది. ఎక్కడికక్కడే కోతలు, పగుల్లిస్తున్న కల్వర్టు, ఇలా అడుగడుగునా నాణ్యత లోపాలు దర్శనమిస్తున్నాయి. ఇదీ కాగిత కారిడార్ భారీ రహదారి దుస్థితి.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో మిత్తల్ స్టీల్ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో సంవత్సరం కిందట కాగిత వద్ద జాతీయ రహదారి నుంచి పాటిమీద గ్రామం వరకు పరిశ్రమకు అనుసంధానంగా ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా 4.5 కిలోమీటర్ల పొడవునా, 20 మీటర్ల వెడల్పుతో పనులు చేపడుతున్నారు. ఇందులో 21 కల్వర్టులు నిర్మించారు. భూమి నుంచి మూడు అడుగుల ఎత్తుతో నిర్మాణం జరుగుతోంది. పనులన్నీ దాదాపు తుది దశకు చేరాయి. ఇటీవలే రోడ్డుపై వెట్మిక్స్ లేయర్లు వేసి రోలింగ్ చేశారు. దీంతో పాటు డివైడర్ల నిర్మాణం మొదలు పెట్టి సగం మేర పూర్తి చేశారు.టన్నుల బరువైన సామగ్రితో వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా భారీ వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. యంత్రాలతో ఎప్పటికప్పుడు రోలింగ్ చేయడం, ఇతర హడావుడి చూస్తే చాలా గట్టిగా పని చేస్తున్నారని పించింది. కానీ ఇటీవల వాయుగుండం ప్రభావంతో రెండు రోజులపాటు నిరంతరాయంగా కురిసిన ఓ మోస్తరు వర్షానికే దీని పనితనం వెలుగులోకి వచ్చింది. రహదారి రెండో కిలోమీటర్ నుంచి కంపెనీ గేట్ ప్రాంతం వరకు నాలుగైదు కల్వర్టుల వద్ద భారీగా కోతకు గురైంది.ముఖ్యంగా పాత శివాలయం సమీపంలో ఏకంగా 40 అడుగుల మేర రహదారి సగానికి పైగా ధ్వంసమైంది. మరింత కుంగిపోవడానికి బీటలు వారి సిద్ధంగా ఉంది. ఏదైనా భారీ వాహనం ఇటుగా రాకపోకలు సాగిస్తే కచ్చితంగా రోడ్డు దిగిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కల్వర్టు చాలా మేర బయటకు కనబడుతోంది. ఈ మార్గంలో ఉన్న ఓ కల్వర్టు అప్పుడే బీటలు వారడం పనుల్లో నాణ్యత లోపానికి అద్దం పడుతోంది. రెండు చోట్ల బీటలు స్పష్టంగా బయటకు కనబడుతున్నాయి. దీనికి తోడు కల్వర్టులను దాటి కింద నుంచి నీరు బయటకు పోయే మార్గం సక్రమంగా లేకపోవడం ఓ కారణంగా మారింది.రహదారి నిర్మాణంలో కల్వర్టుల వద్ద తాత్కాలిక పని మాత్రమే జరిగిందని కారిడార్ పర్యవేక్షణ ఏఈ లలిత తెలిపారు. ఇక్కడ గ్రావెల్ వేసి, రాతిపేర్పు పటిష్ఠం చేయించాల్సి ఉందన్నారు. కొన్ని చోట్ల రోడ్డును ఆనుకుని రక్షణ కాంక్రీట్ గోడలను నిర్మాణం చేయాలని చెప్పారు. ఏకధాటిగా కురిసిన వర్షానికి తోడు రోడ్డు బాగా ఎత్తుగా ఉండటంతో నీటి ప్రవాహానికి ఇలాంటిచోట్ల కోతకు గురయ్యాయని వివరించారు. పని పూర్తి కానప్పుడు భారీ వర్షాలతో ఇలాంటి ఇబ్బందులుంటాయని వీటిని గుత్తేదారే పక్కాగా సరిచేస్తారని వెల్లడించారు. బీటలు పడిన కల్వర్టును పరిశీలించి లోపాలుంటే కచ్చితంగా పునర్నిర్మాణం చేయిస్తామని లలిత పేర్కొన్నారు.

# సీసీటీఎన్ఎస్తో పోలీసింగ్లో సాంకేతిక విప్లవం

**మీటనొక్కితే నేరచరిత్ర!**

**పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థంగా మార్చేందుకు చేపట్టిన క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) కీలకంగా మారుతోంది**

**అయితే వివిధ కారణాలతో ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు.**




దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థంగా మార్చేందుకు చేపట్టిన క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) కీలకంగా మారుతోంది. నేరాలు, నేరస్థులకు సంబంధించిన సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం, దర్యాప్తును వేగవంతం చేయడం, పోలీస్స్టేషన్ల మధ్య సమాచార మార్పిడిని సులభతరం చేయడం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం.సీసీటీఎన్ఎస్ వ్యవస్థకు సుమారు 15 ఏళ్ల క్రితమే శ్రీకారం చుట్టారు. అయితే వివిధ కారణాలతో ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు రాష్ట్రంలో డీజీపీ సీవీ ఆనంద్ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుండటంతో వ్యవస్థ తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించడం వల్ల దీని సామర్థ్యం మరింత పెరుగుతోంది.దేశవ్యాప్తంగా 17 వేలకుపైగా పోలీస్స్టేషన్లను ఒకే నెట్వర్క్ కిందకు తీసుకురావడం సీసీటీఎన్ఎస్ ప్రధాన ఉద్దేశం. ఒక ప్రాంతంలో నమోదైన కేసు వివరాలు అవసరమైనప్పుడు దేశంలోని ఇతర ప్రాంతాల పోలీసులకు కూడా అందుబాటులోకి వస్తాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను జోడించి వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకు సీసీటీఎన్ఎస్-2ను రూపొందిస్తున్నారు.దేశవ్యాప్తంగా నేరస్థులకు సంబంధించిన వేలిముద్రలు, పేర్లు, ఫొటోలు, ఇతర వివరాలను డేటాబేస్లో పొందుపరుస్తారు. అనుమానితుడు లేదా నిందితుడి వేలిముద్రలు, పేరు, ఆధార్ నంబర్, ఫొటో వంటి వివరాలను సీసీటీఎన్ఎస్లో నమోదు చేస్తే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతడిపై నమోదైన కేసుల వివరాలను వేగంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో నేరస్థుల గత చరిత్రను పరిశీలించడం దర్యాప్తు అధికారులకు సులభమవుతుంది.కనిపించకుండాపోయిన వ్యక్తుల పేరు, ఫొటో, ఇతర వివరాలను నెట్వర్క్లో నమోదు చేస్తే గుర్తుతెలియని మృతదేహాల వివరాలతో వాటిని పోల్చే అవకాశం ఉంటుంది. సంబంధిత వ్యక్తి ఎక్కడైనా పోలీసులకు గుర్తిస్తే సమాచారం ఫిర్యాదు నమోదైన పోలీస్స్టేషన్కు చేరేలా వ్యవస్థ ఉపయోగపడుతుంది. చోరీకి గురైన వాహనాలను గుర్తించడంలోనూ ఇదే విధానం కీలకంగా మారనుంది.నేరం జరిగిన ప్రదేశం నుంచే దర్యాప్తు అధికారి ఫొటోలు, వీడియోలు, సాక్షుల వివరాలు వంటి సమాచారాన్ని నేరుగా సీసీటీఎన్ఎస్లో అప్లోడ్ చేయవచ్చు. దర్యాప్తులో ప్రతి దశను ఉన్నతాధికారులు పర్యవేక్షించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వగలరు. దీంతో కేసుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుంది.సీసీటీఎన్ఎస్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలతోనూ అనుసంధానమై ఉండటం మరో ముఖ్యమైన అంశం. నేరస్థలంలో లభించిన శాస్త్రీయ ఆధారాలు, ఫోరెన్సిక్ నివేదికలు, దర్యాప్తు వివరాలను సమన్వయం చేయడం ద్వారా కేసుల విచారణ మరింత పటిష్ఠంగా సాగే అవకాశం ఉంటుంది.కేసు నమోదు నుంచి దర్యాప్తు, ఆధారాల సేకరణ, కేసు పురోగతి, న్యాయవిచారణ వరకు సమాచారాన్ని డిజిటల్ రూపంలో నిర్వహించడంతో పోలీసు సిబ్బందిపై పని భారం తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా అవసరమైన సమాచారాన్ని పోలీసు అధికారులు తమ ఫోన్లలోనే చూసుకునే వీలు ఉంటుంది. ఏఐ, ఆధునిక సాంకేతికతల వినియోగంతో సీసీటీఎన్ఎస్-2 అమల్లోకి వస్తే దేశవ్యాప్తంగా పోలీసింగ్ వ్యవస్థ మరింత వేగవంతం, సమన్వయంతో కూడినదిగా మారే అవకాశం ఉంది.

# విలాసాలే కొంపముంచాయి

**నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ను పట్టించిన ఖరీదైన జీవితం!**


**ఏసీబీ దృష్టిలో పడిన లక్ష్మీ భాస్కర్ విలాసవంతమైన జీవనశైలి**

**రోజుకో ఖరీదైన కారు, విదేశీ పర్యటనలతో డాక్టర్ బిజీబిజీ**

**గతంలో ఉద్యోగం కోల్పోయినా మళ్లీ చేరి అవినీతి బాగోతం**

**రూ.6 కోట్లకు పైగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు**

**లక్ష్మీ భాస్కర్కు సహకరించిన సిబ్బంది, బినామీలపై కూడా దర్యాప్తు కొనసాగింపు**



ఆడంబరమే ఆయన కొంపముంచింది. విలాసవంతమైన జీవనశైలే ఆయనను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు పట్టించింది. రోజూ ఓ కొత్త ఖరీదైన కారులో ఆసుపత్రికి రావడం, తరచూ విదేశీ పర్యటనలకు వెళ్లడం, దేశంలోని లగ్జరీ హోటళ్లు, రిసార్టుల్లో పార్టీలు చేసుకోవడం.. ఇవే నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ అవినీతి బండారాన్ని బయటపెట్టాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన ఆయన కథ, ఆయన జీవనశైలి వల్లే వెలుగులోకి రావడం గమనార్హం.లక్ష్మీ భాస్కర్ విలాసవంతమైన జీవితంపై కొన్నాళ్లుగా ఏసీబీ అధికారులు ఓ కన్నేసి ఉంచారు. ఒక ప్రభుత్వ వైద్యుడికి ఇంతటి సంపద ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో లోతుగా విచారణ చేపట్టారు. 2007 నుంచి ఇప్పటివరకు ఆయన అధికారిక ఆదాయం రూ.2 కోట్లు కాగా, అందులో ఖర్చులు పోను సుమారు రూ.1.05 కోట్లు మిగిలి ఉండాలి. కానీ, ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో ఆయనకు రూ.6.13 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు తేలింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ ఇంకా చాలా రెట్లు అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.లక్ష్మీ భాస్కర్కు అవినీతి మరక అంటడం ఇది మొదటిసారి కాదు. గతంలో నిమ్స్లో వైద్యుడిగా పనిచేస్తున్నప్పుడు ఒక రోగి నుంచి డబ్బులు తీసుకుంటూ అప్పటి నిమ్స్ డైరెక్టర్, దివంగత డాక్టర్ కాకర్ల సుబ్బారావుకు రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయి ఉద్యోగం కోల్పోయారు. అయితే, రాజకీయ పలుకుబడితో ఆయన మళ్లీ నిమ్స్లో అడుగుపెట్టడమే కాకుండా, పరిపాలనా విభాగంలో కీలక స్థానానికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే తనకు అవకాశం దొరికిన ప్రతీచోట వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైంది.ఒకసారి చేసిన తప్పు నుంచి గుణపాఠం నేర్చుకోకుండా, మరింతగా అవినీతి ఊబిలో కూరుకుపోయిన లక్ష్మీ భాస్కర్.. తన విలాసవంతమైన జీవనశైలితో తానే దొరికిపోయారు. ప్రస్తుతం ఏసీబీ అధికారులు ఆయనకు సహకరించిన ఇతర ఉద్యోగులు, బినామీలపై కూడా దృష్టి సారించి దర్యాప్తును విస్తృతం చేస్తున్నారు.

# 60 ఏళ్లు దాటాక కూడా 'హోమ్ లోన్' ఇస్తారా

**బ్యాంక్ రూల్స్ ఏం చెబుతున్నాయంటే**

**సీనియర్ సిటిజన్లకు 'హోమ్ లోన్'**



ఈ ప్రత్యేక అర్హత ప్రమాణాలు పాటించాలంటున్న నిపుణులు!

ఉద్యోగం, కుటుంబ బాధ్యతల కారణంగా ఎక్కువ మంది ఉద్యోగులు రిటైర్మెంట్ వరకు సొంతింటి కలను నెరవేర్చుకోలే కపోతారు. కానీ, ఎవరికైనా వృద్ధాప్యంలో సొంత గూడు అనేది చాలా అవసరం. ఈ క్రమంలోనే చాలా మంది బాధ్యతలన్నీ తీరాక సొంతింటి ప్రయత్నాలు మొదలుపెడుతుంటారు. అయితే, 60 ఏళ్లు ఆపైన వయసు కలిగిన సీనియర్ సిటిజన్లు హోమ్ లోన్ తీసుకోవచ్చా అసలు బ్యాంకులు వారికి గృహ రుణాలు ఇస్తాయా అనే ప్రశ్నలు చాలా మంది మదిలో మెదులుతుంటాయి. మరి, ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.సీనియర్ సిటిజన్లు హోమ్ లోన్ పొందడం కొంత సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, అనేక రుణ కంపెనీలు వృద్ధుల కోసం సులభమైన అర్హత ప్రమాణాలు, ప్రత్యేక గృహ పథకాలను ప్రవేశపెట్టాయి. వీరు పదవీ విరమణ తర్వాత కొన్ని ప్రమాణాలు ఫాలో అవ్వడం ద్వారా సొంత ఇల్లు కొనుగోలు చేయాలనే కలను సాకారం చేసుకోవడం సాధ్యమే అంటున్నారు నిపుణులు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాంకులు సీనియర్ సిటిజన్లను ఒక పెద్ద మార్కెట్‌గా గుర్తించి, వారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నాయి. వీళ్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పరిష్కారాలను అందించడంతో పాటు వారికి సౌకర్యవంతమైన పేమెంట్ ఆప్షన్లను అందిస్తున్నాయి. కొన్నిసార్లు వృద్ధులకు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజుల వంటి వాటిలో ప్రత్యేక రాయితీలనూ ఇస్తుంటాయి బ్యాంకులు. అంతేకాకుండా, వారి వయసును దృష్టిలో ఉంచుకుని ఉచిత కన్సల్టేషన్స్, ఇంటి వద్దే ఆర్థిక సేవలు అందించే సౌకర్యాలనూ కల్పిస్తున్నాయి. ఇలాంటి సేవలన్నింటిని సీనియర్లు ఉపయోగించుకోవచ్చంటున్నారు నిపుణులు.కొన్ని సంప్రదాయ బ్యాంకులు సీనియర్ సిటిజన్ల లోన్స్‌పై కఠినమైన అర్హత ప్రమాణాలు విధించొచ్చని చెబుతున్నారు. అయితే, మరికొన్ని బ్యాంకులు రిటైర్మెంట్ పొందిన వారి కోసం ప్రత్యేక హోమ్ లోన్స్ అందిస్తున్నాయి. యువ, మధ్యస్థ ఏజ్‌లో ఉన్నప్పుడు, వారికి అనేక ఏళ్ల ఉద్యోగ జీవితం ముందుంటుంది. అందువల్ల, లోన్ కంపెనీలు రుణాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యంపై ఉన్న నమ్మకంతో ఎక్కువ మొత్తంలో లోన్ మంజూరు చేస్తాయంటున్నారు నిపుణులు. కానీ, 60 సంవత్సరాల ఏజ్‌లో లోన్ తీసుకునేటప్పుడు, ఆదాయ పరిమితులు, జీవిత కాలంపై ఉండే అనిశ్చితి కారణంగా లోన్ అర్హత తగ్గుతుందని గుర్తుంచుకోవాలి. కాబట్టి, పెన్షన్, పొదుపు, ఏవైనా అదనపు ఆదాయ వనరులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు.60 ఏళ్ల వయసులో హోమ్ లోన్ పొందడానికి ట్రై చేసినప్పుడు, చాలా మందికి అది ఇబ్బందిగా, అత్యంత సవాలుగా అనిపిస్తుంది. అయినప్పటికీ, క్రెడిట్ నిర్వహణ పట్ల చిత్తశుద్ధి, క్రమశిక్షణతో వ్యవహరిస్తే, మీరు కోరుకున్న హోమ్ లోన్ పొందే అవకాశాలను గణనీయంగా మెరుగుపరుచుకోవచ్చని సూచిస్తున్నారు నిపుణులు. దీనికై సీనియర్లు, సులభమైన హోమ్ లోన్ వడ్డీ రేట్లు, సౌకర్యవంతమైన చెల్లింపు నిబంధనలను పొందడానికి వారి ప్రాథమిక క్రెడిట్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలంటున్నారు.'క్రెడిట్ స్కోరు' హోమ్ లోన్‌కు ఒక ముఖ్యమైన అర్హత ప్రమాణం. బ్యాంకులు దరఖాస్తుదారుని లోన్ అప్లికేషన్‌ను యాక్సెప్ట్ చేయడానికి అతనికి కనీసం 700 క్రెడిట్ స్కోరు ఉండాలని ఆశిస్తాయి. అందుకే, లోన్ అప్లికేషన్ రిజెక్ట్ అవ్వకుండా ఉండడానికి, అప్లై చేసే ముందే మీ క్రెడిట్ నివేదికను పరిశీలించి, మంచి క్రెడిట్ స్కోర్ ఉండేలా చూసుకోవాలంటున్నారు. క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉండడానికి పెండింగ్‌లో ఉన్న లోన్స్‌ను గడువులోగా కట్టడం, తక్కువ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని పాటించడం, ఆలస్య చెల్లింపులను నివారించడం ద్వారా మీ క్రెడిట్ స్కోరును మెరుగ్గా ఉంచుకోవచ్చంటున్నారు.సీనియర్ సిటిజన్స్ హోమ్ లోన్ కోసం అప్లై చేసేటప్పుడు ఉమ్మడి జాయింట్ హోమ్ లోన్ తీసుకోవడాన్ని పరిగణించి రుణ అర్హతను మెరుగుపర్చుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. స్థిరమైన ఆదాయ వనరు కలిగిన మీ జీవిత భాగస్వామి, కుమారుడు లేదా కుమార్తెతో కలిసి ఉమ్మడి హోమ్ లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. బ్యాంకు లోన్ మంజూరు చేసే ముందు సహ-దరఖాస్తుదారుకు సంబంధించిన రుణ చెల్లింపు సామర్థ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకునే ఛాన్స్ ఉన్నందున, ఇది మీ గృహ రుణ అర్హతను మెరుగుపరుస్తుందని గుర్తుంచుకోవాలంటున్నారు.రిటైర్మెంట్ పొంది మీ ఆర్థిక అవసరాలు పెన్షన్ ద్వారా తీర్చుకుంటున్నట్లయితే, తక్కువ 'లోన్-టు-వాల్యూ'(రాం) నిష్పత్తిని ఎంచుకోవడం బెటర్ అంటున్నారు. ఎల్‌టీవీ నిష్పత్తి మీ నెలవారీ ఆదాయంపై లోన్ ఈఎంఐల మొత్తం విలువ ఎంత శాతంలో ఉందో తెలుపుతుంది. ఇక్కడ మీ ఇన్‌కమ్‌పై ఎటువంటి లోన్స్ లేనప్పుడు హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేస్తే, రుణం ఆమోదం పొందడానికి ఎక్కువ ఛాన్స్ ఉంటుందంటున్నారు. ఇంకా, ఇల్లు కొనేటప్పుడు ఎక్కువ డౌన్ పేమెంట్ చేయడానికి ట్రై చేయండి. డౌన్ పేమెంట్‌కు మీ పదవీ విరమణ నిధులు, ఎఫ్‌డీలు, మీరు సమకూర్చుకున్న ఇతర నిధులను ఉపయోగించొచ్చని చెబుతున్నారు. దీనివల్ల మీ లోన్ మొత్తం తగ్గడమే కాకుండా, వడ్డీ చెల్లింపుల భారం కూడా తగ్గుతుందని సూచిస్తున్నారు నిపుణులు.

# దలాల్ స్ట్రీట్‌లో 'బ్లడ్‌బాత్'.. గంటలో రూ.5 లక్షల కోట్లు ఆవిరి.. కారణాలివే!

**ఇవాళ్టి ట్రేడింగ్‌లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు**

**గంటలోనే 900 పాయింట్లకు పైగా పతనమైన సెన్సెక్స్**

**సుమారు రూ.4.9 లక్షల కోట్ల సంపదను కోల్పోయిన ఇన్వెస్టర్లు**

**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో పెరుగుతున్న ముడి చమురు ధరలు**

**విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, గ్లోబల్ అనిశ్చితి ప్రధాన కారణాలు**



భారత స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభమైన గంటలోపే బీఎస్ఈ సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా పతనమైంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 50 కూడా కీలకమైన 23,000 మార్కు కిందకు జారిపోయింది. ఈ భారీ పతనంతో ఇన్వెస్టర్ల సంపద కేవలం గంటల వ్యవధిలోనే రూ.4.9 లక్షల కోట్లకు పైగా ఆవిరైంది.వరుసగా ఏడు వారాల పాటు నష్టాలను చవిచూసిన మార్కెట్లు, ఈ వారం తొలిరోజే మరింత కుప్పకూలడం ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన నింపింది. ఈరోజు ఉదయం ట్రేడింగ్ మొదలైనప్పుడు బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,82,16,004 కోట్లుగా ఉండగా.. ఉదయం 10:15 గంటల కల్లా అది రూ.4,77,19,611 కోట్లకు పడిపోయింది. ఈ పతనానికి కేవలం ఒకే కారణం కాదని, పలు ప్రతికూల అంశాలు కలిసికట్టుగా మార్కెట్లపై దాడి చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**మార్కెట్ పతనానికి ఐదు ప్రధాన కారణాలు:**

1.పెరుగుతున్న ముడి చమురు ధరలు: అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైనే కొనసాగుతోంది. భారత్ తన చమురు అవసరాల్లో అత్యధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటున్నందున, ముడి చమురు ధరల పెరుగుదల తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది దేశ దిగుమతి బిల్లును, ద్రవ్యోల్బణాన్ని పెంచి రూపాయిపై ఒత్తిడి తెస్తుంది. ఈ అంశంపై భిల్వారియాఫిన్‌సర్వ్ భాగస్వామి అభిషేక్ భిల్వారియా 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ.. "అధిక ఇంధన ధరలు కంపెనీల మార్జిన్‌లను దెబ్బతీస్తాయి. అందుకే ఇన్వెస్టర్లు చమురు ధరల కదలికలను నిశితంగా గమనిస్తున్నారు" అని వివరించారు.

2.అమెరికా బాండ్ ఈల్డ్స్: అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్, ముఖ్యంగా యూఎస్ 10-ఏళ్ల ట్రెజరీ ఈల్డ్స్ గణనీయంగా పెరగడం మార్కెట్లను భయపెడుతోంది. అమెరికా బాండ్లపై అధిక రాబడి వస్తుండటంతో, విదేశీ ఇన్వెస్టర్లు భారత్ వంటి వర్ధమాన మార్కెట్లలోని రిస్క్‌తో కూడిన ఈక్విటీల నుంచి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుని, సురక్షితమైన డాలర్ ఆస్తుల వైపు మొగ్గుచూపుతున్నారు.

3.విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు: అంతర్జాతీయ ప్రతికూలతల నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఫీ××ం) భారత మార్కెట్ల నుంచి భారీగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ముఖ్యంగా లార్జ్-క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలకు దిగుతుండటంతో సూచీలపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. "దేశీయంగా ద్రవ్య లభ్యత కొంత మద్దతు ఇస్తున్నప్పటికీ, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు సెంటిమెంట్‌ను బలహీనపరుస్తున్నాయి" అని భిల్వారియా తెలిపారు.

4.బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ పతనం: ఇవాళ్టి ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. సూచీలలో ఈ రంగాల వెయిటేజీ అధికంగా ఉండటంతో, వీటి పతనం సెన్సెక్స్, నిఫ్టీలను మరింత కిందకు లాగింది.

5.అంతర్జాతీయ అనిశ్చితి: అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, అధిక బాండ్ ఈల్డ్స్ వంటి కారణాలతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోవడానికి వెనకాడుతున్నారు. ఇప్పటికే బలహీనంగా ఉన్న భారత మార్కెట్లపై ఈ గ్లోబల్ 'రిస్క్-ఆఫ్' సెంటిమెంట్ మరింత ప్రతికూల ప్రభావం చూపింది.శుక్రవారం నాటి ముగింపు సెన్సెక్స్ 73,896 వద్ద, నిఫ్టీ 23,140.50 వద్ద ఉండగా.. ఈరోజు ఉదయం బలహీనమైన అంతర్జాతీయ సంకేతాలతో మార్కెట్లు అమ్మకాల సుడిగుండంలో చిక్కుకున్నాయి.

# తల్లిదండ్రులకు ఆరోగ్య బీమా.. ఈ ఐదు అంశాలను అస్సలు మరవొద్దు!

**తల్లిదండ్రులకు ఆరోగ్య బీమా తీసుకునేటప్పుడు ప్రీమియం మాత్రమే చూడొద్దు**


**చికిత్స ఖర్చులకు సరిపడా బీమా హామీ మొత్తాన్ని ఎంచుకోవడం ముఖ్యం**

**ముందే ఉన్న వ్యాధులకు వర్తించే నిబంధనలను తప్పకుండా చూడాలి**

**వెయిటింగ్ పీరియడ్‌పై పరిశీలన తప్పనిసరి**

**కో-పేమెంట్, సబ్-లిమిట్స్ వంటి క్లాజులతో చేతి నుంచి పెట్టే ఖర్చుల అంచనా**

**సమీపంలోని క్యాష్‌లెస్ ఆసుపత్రుల నెట్‌వర్క్‌ను తప్పక తనిఖీ చేయాలి**



వయసు పైబడిన తల్లిదండ్రులకు ఆరోగ్య బీమా తీసుకోవాలనుకోవడం చాలా మంది తీసుకునే ఒక మంచి నిర్ణయం. అయితే, చాలామంది కేవలం తక్కువ ప్రీమియం మొత్తాన్ని చూసి పాలసీని ఎంచుకుంటారు. కానీ, అసలైన ఆర్థిక భారం ఆసుపత్రిలో చేరినప్పుడు కో-పేమెంట్లు, వెయిటింగ్ పీరియడ్, కవరేజ్ పరిమితుల రూపంలో బయటపడుతుంది.అందుకే, ఏదైనా వైద్య అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు పాలసీ ఎంతవరకు అండగా నిలుస్తుందో ముందే అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పేరెంట్స్‌కు పాలసీ తీసుకునేటప్పుడు ఈ ఐదు కీలక అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని నిపుణులు చెబుతున్నారు.

### 1. బీమా హామీ మొత్తం సరిపోతుందా

వయసు పెరిగే కొద్దీ వైద్య ఖర్చులు భారీగా ఉంటాయి. ముఖ్యంగా శస్త్రచికిత్సలు లేదా దీర్ఘకాలిక చికిత్సలకు లక్షల్లో ఖర్చవుతుంది. తక్కువ ప్రీమియం కోసం తక్కువ బీమా హామీ ఉన్న పాలసీ తీసుకుంటే, ఆసుపత్రి బిల్లులో అధిక భాగాన్ని సొంత పొదుపు నుంచి చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి తల్లిదండ్రుల వయసు, వారి ఆరోగ్య పరిస్థితి, నివసించే నగరంలోని వైద్య ఖర్చులను బట్టి సరిపడా కవరేజీని ఎంచుకోవాలి. తక్కువ ఖర్చుతో అదనపు రక్షణ కోసం సూపర్ టాప్-అప్ పాలసీని కూడా పరిశీలించడం మంచిది.

### 2. ముందుగా ఉన్న వ్యాధుల పరిస్థితి

వృద్ధుల్లో చాలా మందికి మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు వంటివి ముందే ఉంటాయి. పాలసీ తీసుకున్న వెంటనే వీటికి కవరేజ్ లభిస్తుందని అనుకోవద్దు. ప్రతి పాలసీలోనూ ఇలాంటి వ్యాధులకు నిర్దిష్ట 'వెయిటింగ్ పీరియడ్' ఉంటుంది. ఈ కాలపరిమితి (ఉదాహరణకు 2 నుంచి 4 ఏళ్లు) ముగిశాకే ఆ వ్యాధులకు సంబంధించిన చికిత్స ఖర్చులను బీమా కంపెనీ చెల్లిస్తుంది. ఈ నిబంధనను సరిగా చూసుకోకపోతే, క్లెయిమ్ తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంది.

### 3. చేతి నుంచి పెట్టే ఖర్చులు

ఎక్కువ మొత్తానికి పాలసీ తీసుకున్నా కూడా, కొన్నిసార్లు చేతి నుంచి పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించాల్సి రావచ్చు. దీనికి ప్రధాన కారణం 'కో-పేమెంట్' క్లాజ్. దీని ప్రకారం, మొత్తం బిల్లులో 10% లేదా 20% వంటి నిర్దిష్ట శాతాన్ని పాలసీదారుడే భరించాలి. అలాగే, ఆసుపత్రి గది అద్దె, నిర్దిష్ట చికిత్సలపై 'సబ్-లిమిట్స్' (పరిమితులు) విధిస్తాయి. ఈ పరిమితికి మించిన ఖర్చును మనమే భరించాలి. అందుకే, కేవలం ప్రీమియం తక్కువగా ఉందని కాకుండా ఈ నిబంధనలను క్షుణ్ణంగా చూడాలి.

### 4. సమీపంలోని క్యాష్‌లెస్ ఆసుపత్రులు

పాలసీ ఫీచర్లు ఎంత ముఖ్యమో, బీమా కంపెనీకి ఉన్న ఆసుపత్రుల నెట్‌వర్క్ కూడా అంతే ముఖ్యం. అత్యవసర పరిస్థితుల్లో జేబు నుంచి డబ్బు చెల్లించకుండా చికిత్స పొందాలంటే 'క్యాష్‌లెస్' సౌకర్యం తప్పనిసరి. పాలసీ తీసుకునే ముందు తల్లిదండ్రులు నివసించే ప్రాంతానికి సమీపంలో, వారు కోరుకునే ఆసుపత్రులు బీమా కంపెనీ నెట్‌వర్క్‌లో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలి. క్యాష్‌లెస్ క్లెయిమ్ కోసం అనుసరించాల్సిన ప్రక్రియ గురించి కూడా ముందుగానే తెలుసుకోవడం మంచిది.

### 5. దీర్ఘకాలిక ప్రయోజనం, నిబంధనలు

తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాను దీర్ఘకాలిక రక్షణగా చూడాలి. పాలసీ రెన్యువల్ నిబంధనలు ఎలా ఉన్నాయి బీమా మొత్తం ఒకే ఏడాదిలో ఖర్చయితే తిరిగి పునరుద్ధరించే సౌకర్యం ఉందా ఆసుపత్రిలో చేరడానికి ముందు, డిశ్చార్జ్ అయిన తర్వాత అయ్యే ఖర్చులకు కవరేజ్ ఎంత ఇస్తున్నారు వయసు పెరిగేకొద్దీ ప్రీమియం ఎంత పెరుగుతుంది వంటి విషయాలను సమీక్షించాలి. అప్పుడే నిజంగా అవసరమైనప్పుడు పాలసీ సమర్థంగా అండగా నిలుస్తుంది. కేవలం ప్రీమియంపై దృష్టి పెట్టకుండా ఈ అంశాలను బేరీజు వేసుకుంటేనే సరైన ఆర్థిక భద్రత లభిస్తుంది.

# మార్కెట్లలో అమ్మకాల సునామీ.. 900 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

**సోమవారం భారీ నష్టాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు**

**900 పాయింట్లకు పైగా పతనమైన సెన్సెక్స్**

**కీలకమైన 23,000 మార్కును కోల్పోయిన నిఫ్టీ**

**అంతర్జాతీయ పరిణామాలు, ముడి చమురు ధరల పెరుగుదల ప్రభావం**

**విదేశీ మదుపర్ల భారీ అమ్మకాలతో కొనసాగుతున్న ఒత్తిడి**



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల సంకేతాలతో సూచీలు కుప్పకూలాయి. ప్రముఖ సూచీ సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా పతనమై 73,000 మార్క్ దిగువకు చేరగా, నిఫ్టీ కీలకమైన 23,000 మార్కును కోల్పోయింది. ఉదయం 9.45 గంటల సమయంలో సెన్సెక్స్ 900 పాయింట్ల నష్టంతో 72,995 వద్ద, నిఫ్టీ 275 పాయింట్ల నష్టంతో 22,865 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.అంతర్జాతీయ పరిణామాలు మార్కెట్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచే విషయంలో ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించారన్న వార్తలతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 2 శాతం పెరిగి 106.60 డాలర్లకు చేరడం మదుపర్లలో ఆందోళన నింపింది. దీనికి తోడు అమెరికా బాండ్ యీల్డ్స్ 5 శాతం పైనే స్థిరంగా కొనసాగడం కూడా ఒత్తిడికి కారణమైంది.మరోవైపు, విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) అమ్మకాల బాట పట్టడం మార్కెట్ పతనానికి ఆజ్యం పోసింది. గత శుక్రవారం ఒక్కరోజే వారు రూ. 3,696 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ పరిణామాల నేపథ్యంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా 14 పైసలు బలహీనపడి 95.89 వద్ద కొనసాగుతోంది.ఈ అమ్మకాల ఒత్తిడితో హిందాల్కో, గ్రాసిమ్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్ వంటి ప్రధాన షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అయితే, ప్రతికూల మార్కెట్‌లోనూ కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్, ఎస్‌బీఐ లైఫ్ వంటి కొన్ని షేర్లు స్వల్ప లాభాలతో సాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లలో ఈ ఒత్తిడి మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# చివరి నిమిషంలో బ్యాంకుల సమ్మె వాయిదా.. యథావిధిగా కార్యకలాపాలు

**చివరి క్షణంలో వాయిదాపడ్డ మూడు రోజుల బ్యాంకు ఉద్యోగుల సమ్మె**

**5 రోజుల పని వారంపై కమిటీ ఏర్పాటుకు ఐబీఏ అంగీకారం**

**అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'కు మొబైల్ రిటైలర్ల పిలుపు**

**యూపీఐ మర్చంట్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ వ్యాపారుల నిరసన**

**తమకు సంబంధం లేదన్నసీఏఐటీ**




దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరగాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషంలో వాయిదా పడింది. దీంతో వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ యథావిధిగా పనిచేస్తాయని యూనియన్ ప్రకటించింది.వారానికి ఐదు రోజుల పని దినాల డిమాండ్‌పై చర్చించేందుకు వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడానికి ఐబీఏ అంగీకరించింది. ప్రస్తుతం నెలకు రెండు, నాలుగో శనివారాలు మాత్రమే బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. కొత్త కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలించి, ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటుందని యూఎఫ్‌బీయూ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు ఇతర పెండింగ్ అంశాలపై కూడా చర్చలు జరపనున్నట్లు వెల్లడించింది.ఇదిలావుండగా, మొబైల్ రిటైలర్లు మరో నిరసనకు సిద్ధమవుతున్నారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీ (ఎండీఆర్) విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చింది. ఆ రోజు మొబైల్ దుకాణాల్లో యూపీఐ చెల్లింపులు స్వీకరించకుండా క్యూఆర్ కోడ్‌లపై నల్ల వస్త్రం కప్పి నిరసన తెలుపుతామని పేర్కొంది.ఈ కొత్త ఛార్జీల వల్ల చిన్న రిటైలర్లపై నెలకు రూ.2,000 నుంచి రూ.12,000 వరకు భారం పడుతుందని ఏఐఎంఆర్ఏ ఆరోపించింది. అయితే, ఈ నిరసనలో తాము పాలుపంచుకోవడం లేదని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) స్పష్టం చేసింది. బ్యాంకు సమ్మె వాయిదా సానుకూల పరిణామం కాగా, యూపీఐ ఛార్జీల వ్యవహారం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పండగ సీజన్‌కు ముందే షాక్: పెరగనున్న ఏసీ, టీవీ, ఫ్రిజ్‌ల ధరలు

**అక్టోబర్ 1 నుంచి 5-8 శాతం మేర పెరగనున్న ధరలు**

**ఏసీలు, టీవీలు, వాషింగ్ మెషిన్ల రేట్ల పెంపునకు కంపెనీల నిర్ణయం**

**ముడిసరుకుల ధరల పెరుగుదలే కారణమంటున్న తయారీదారులు**

**ఈ ఏడాదిలో ధరలు పెరగడం ఇది మూడోసారి**

పండగ సీజన్ ప్రారంభానికి ముందే వినియోగదారులకు షాక్ తగలనుంది. ఏసీలు, ఎల్ఈడీ టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్ల వంటి గృహోపకరణాల ధరలు అక్టోబర్ 1 నుంచి పెరగనున్నాయి. ప్రముఖ కంపెనీలు 5 నుంచి 8 శాతం వరకు ధరలను పెంచేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఏడాదిలో ఇలా ధరలు పెంచడం ఇది మూడోసారి కావడం గమనార్హం.రాగి, ఉక్కు, అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు భారీగా పెరగడం, రవాణా ఖర్చులు అధికమవడం, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా కరెన్సీ మారకం విలువలో వస్తున్న హెచ్చుతగ్గులే ఈ పెంపునకు ప్రధాన కారణాలని పరిశ్రమ వర్గాలు వివరిస్తున్నాయి. ఏసీల ధరలు 5 నుంచి 8 శాతం మేర పెరగనుండగా, టీవీలు, వాషింగ్ మెషీన్ల ధరలు 3-4 శాతం వరకు పెరగనున్నాయి.బ్లూస్టార్, గోద్రెజ్, హాయర్, డైకిన్ వంటి సంస్థలు ఇప్పటికే ధరల పెంపును ప్రకటించాయి. ఎల్జీ, వోల్టాస్, హిటాచి బ్రాండ్ ఏసీలను విక్రయించే బాష్ హోమ్ కంఫర్ట్ కూడా సుమారు 5 శాతం ధరలను పెంచినట్లు తెలుస్తోంది. ముడిసరుకుల ధరల పెరుగుదల వల్లే ధరలు పెంచక తప్పడం లేదని బ్లూస్టార్ ఎండీ బి.త్యాగరాజన్ తెలిపారు. రాగి ధర గత ఏడాదితో పోలిస్తే భారీగా పెరిగిందని, అందుకే ఏసీల ధరలను 5 శాతం పెంచుతున్నామని హాయర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్.ఎస్.సతీష్ వివరించారు.అయితే, డీలర్ల వద్ద పాత స్టాక్ ఒకటి, ఒకటిన్నర నెలల పాటు అందుబాటులో ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో దీపావళి వరకు వినియోగదారులకు కొంతమేర పాత ధరలకే ఉత్పత్తులు లభించవచ్చు. దీపావళి తర్వాత కొత్త ధరలు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు.




# ‘ఆదర్శకుటుంబం’ వేరే లెవెల్

‘దాదాపుగా 20ఏళ్ల తర్వాత త్రివిక్రమ్‌తో కలిసి పనిచేశాను. తను రచన చేసిన నువ్వునాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలు క్లాసిక్ లవ్‌స్టోరీలుగా నిలిచాయి. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత నాకోసం అద్భుతమైన కథను తెచ్చారు త్రివిక్రమ్. ఇందులో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. ఊహించని ట్విస్టులుంటాయి. ట్రీట్మెంట్ కొత్తగా ఉంటుంది. ‘ఆదర్శకుటుంబ’ మామూలు కుటుంబం కాదు. ఇది వేరే లెవెల్. త్రివిక్రమ్ అద్భుతంగా హ్యాండిల్ చేశారు. మీరు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు’ అని అగ్ర కథానాయకుడు వెంకటేశ్ నమ్మకం వెలిబుచ్చారు. ఆయన హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47 --శాఖ 47’. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈసినిమాలోని తొలి పాట ‘నారాయణమ్మ..’ను మేకర్స్ విడుదల చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో వెంకటేశ్ మాట్లాడారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ ‘వెంకటేశ్‌గారి ‘పవిత్రబంధం’ సినిమాతో నా సినీప్రయాణం మొదలైంది. ‘నువ్వునాకు నచ్చావ్’తో మా బంధం బలపడింది. అందుకే ఆయనకు నేనెప్పుడూ కృతజ్ఞుడినై ఉంటా. ఈ పాట రామజోగయ్య అద్భుతంగా రాస్తే, అంతే అద్భుతంగా తమన్ స్వరపరిచారు. వెంకటేశ్‌గారితోపాటు శ్రీనిధిశెట్టి, డింపుల్ హయాతి, నివేద పేతురాజ్ పాటకు అందాన్ని తెచ్చారు. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుంది’ అని తెలిపారు.

# రామాయణ దృశ్యమాలిక





ఎన్నిమార్లు విన్నా.. ఎన్నిసార్లు కన్నా.. తనివితీరని పుణ్యగాధ ‘రామాయణం’. అది మన దేశ సంపద. మన అస్తిత్వానికి ప్రతీక. అందుకే.. ఎన్నిసార్లు తెరకెక్కినా ఈ దృశ్యకావ్యాన్ని చూసేందుకు జనం సిద్ధంగానే ఉంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో దాదాపు 3వేల కోట్ల భారీ నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా ‘రామాయణం’ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈచిత్రంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణబ్రహ్మగా ‘కేజీఎఫ్’ఫేం యశ్ కనిపించనున్నారు. తొలి భాగం దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈసినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఆదివారం ఈ సినిమా నుంచి రెండు పోస్టర్లను విడుదల చేశారు. అందులో తొలి పోస్టర్ సీతారామలక్ష్మణులది కాగా, రెండో పోస్టర్ రావణబ్రహ్మది. వనవాసకాలంలో సీతాలక్ష్మణ సమేతంగా ధనుర్బాణాలతో కనిపిస్తున్న రామచంద్రమూర్తిని తొలిపోస్టర్‌లో చూడొచ్చు. రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇక సర్వాలంకారభూషితుడైన రావణబ్రహ్మగా యశ్‌ని రెండో పోస్టర్‌లో చూడొచ్చు. మహాశక్తివంతుడు, బ్రహ్మజ్ఞాని, లంకాధీశుడైన రావణుడ్ని ఈ పోస్టర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఇందులో రావణపత్ని మండోదరిగా కాజల్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఆ రోజే నిజమైన డాటర్స్ డే

“ఆడవాళ్లకు నిజమైన స్వాతంత్ర్యం అంటే నేను నమ్మేది ఏంటంటే... ఒక ఆడపిల్ల రాత్రి పూట ఒంటరిగా నడవగలిగిన రోజు, చీకటి పడ్డాక పార్కులో కూర్చోగలిగిన రోజు, తనకు నచ్చిన దుస్తులు ధరించగలిగిన రోజు, ఎలాంటి భయం లేకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించగలిగిన రోజు, అలానే పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అని ఆలోచించని రోజు... నిజమైన ‘డాటర్స్ డే’. ఆ రోజునే మనం నిజమైన డాటర్స్ డేని జరుపుకోవాలి” అని కృతీ సనన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆదివారం ‘డాటర్స్ డే’ని పురస్కరించుకుని ఆమె ఈ విధంగా అన్నారు. ఇంకా సమాజంలో ఆడపిల్లల భద్రత గురించి ఆమె షేర్ చేసుకున్న కొన్ని విషయాలు ఈ విధంగా... “మీ కూతురు మీకు ఫోన్ చేసి ‘నన్ను కొందరు పురుషులు వెంబడిస్తున్నట్లు అనిపిస్తోంది’ అని చెబుతున్నట్లు ఊహించుకోండి, రాత్రిపూట ఒంటరిగా నడుస్తూ, భయంతో వెనక్కి తిరిగి చూసుకోవడం... ఇంటికి చేరేలోపే మీ కూతురి ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోవడం... ఇలాంటి పరిస్థితులను ఒక్కసారి ఊహించుకుని చూడండి... వీటి గురించి లోతుగా ఆలోచించండి. అప్పుడు మన ఆడపిల్ల భద్రత లేని సమాజంలో ఉన్న విషయం ఇంకా బాగా అర్థం అవుతుంది. ఆడపిల్ల ఇంటికి క్షేమంగా చేరిన తర్వాత కుటుంబ సభ్యులకు ‘నేను ఇంటికి వచ్చేశాను’ అని ఫోన్ చేసి చెప్పాల్సిన అవసరం లేని రోజు రావాలి. అలాంటి సురక్షితమైన ప్రపంచాన్ని కూతుళ్లకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆడపిల్ల బయటకు వెళ్లినప్పుడు లైవ్ లొకేషన్ షేర్ చేయడం, పెప్పర్ స్ప్రే వెంట తీసుకెళ్లడం, నడవడానికి బదులుగా క్యాబ్ బుక్ చేసుకోవడం, కేవలం సేఫ్‌గా భావించడం కోసం ఎవరికైనా ఫోన్ చేయడం... ఇవన్నీ కూడా తన జీవనశైలిలో భాగం చేసుకునేలా మనమే ఆమెను బలవంతం చేశాం” అంటూ కృతీ సనన్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. కృతి చెప్పినది అక్షరాలా నిజం అని కొందరు, ఆడపిల్లల భద్రత విషయంలో ప్రపంచం చాలా మారాలని కొందరు నెటిజన్లు స్పందించారు.



# ప్రేమతో కూడిన హృదయం



తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన పాన్ ఇండియా యాక్షన్ డ్రామా ‘స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్’. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రచారాన్ని మేకర్స్ వేగవంతం చేశారు. తాజాగా ఇందులో కీలకపాత్ర పోషిస్తున్న జరీనా వహాబ్ ఫస్ట్‌లుక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. ‘ప్రేమతో కూడిన హృదయం.. పోరాటాలతో నిండిన జీవితం’ అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పొందుపరచిన క్యాప్షన్ జరీనా వహాబ్ పాత్రపై, ఈ సినిమా కథపై ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె జుబైదాగా కనిపించనున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా, దునియా విజయ్ విలన్‌గా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రానికి కెమెరా: సామ్ కె.నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: పూరీ జగన్నాథ్, చార్మీకౌర్, జె.బి.నారాయణ్‌రావు కొండ్రోళ్ల, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THIRUMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040